31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శనివారం 03 జనవరి 2026 పేజీలు : 8

## ఏపి డిప్యూటీ సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు



- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్

**చురకలు విలేకరి,మల్యాల,జనవరి 2 :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం కొండగట్టు పర్యటన సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు పరిశీలించారు. డిప్యూటీ సీఎం పర్యటన సందర్భగా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ,సభా స్థల ఏర్పాట్లు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు.అనంతరం హెలిప్యాడ్,శిలాఫలకం,గుడి ఆవరణ ప్రదేశంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు.నేటి పర్యటన నేపథ్యంలో కొండగట్టు ప్రాంతంలో ట్రాఫిక్

2లో

### విద్యా ప్రమాణాలను
## మెరుగు పరిచేందుకు ఎంఐఎం కృషి

- అసదుద్దీన్ ఓవైసీ కృషితోనే మైనారిటీ గురుకులాలకు అంకురార్పణ
- నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, జనవరి 2 :** తెలంగాణ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఎంఐఎం పార్టీ విశేషంగా కృషి చేస్తుందని నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలో రూబీ ఫంక్షన్ హాల్లో చేసిన సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ 2026 గైడ్స్ను జగిత్యాల పట్టణ ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలల్లో పద తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ముఖ్యంగా బాల,బాలికలు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,జీవితంలో పదవ తరగతి వార్షిక పరీక్ష కీలకమని, ఈ పరీక్షలో ఉత్తీర్ణులు అవ్వడానికి సాలారే మిల్లత్ గైడ్ దోహదపడుతుందన్నారు. మాజీ ఎం పీ, దివంగత సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ భవిష్యత్ తరాలకు ఉన్నత విద్యను అందించాలనే సంకల్పంతో గత 25 సంవత్సరాల క్రితం ఆల్ ఇన్ వన్ గైడ్లను ఎంఐఎం పార్టీ తరపున ఉచితంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందజేస్తున్నట్లు,సాలారే మిల్లత్ తర్వాత,తమ అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ, శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీలు తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ఉర్దూను బ్రతికించడం కోసం ఉర్దూ మీడియం పాఠశాలల విద్యా ప్రమాణాలు పెంచడం కోసం,ముస్లింల విద్య అభివృద్ధి కోసం అమోఘమైనటువంటి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ఎంఐఎం అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ,శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీల సారథ్యంలో హైదరాబాద్ నగరవ్యాప్తంగా పేద ముస్లింల పిల్లలకు బాసటగా నిలవాలనే సంకల్పంతో కార్పొరేట్ స్థాయిలో 20 పాఠశాలలను స్థాపించి,20 వేల మంది విద్యార్థులకు ప్రతి ఏటా విద్యను ఉచితంగా అందిస్తున్నటువంటి ఘనత వీరికి దక్కుతుందన్నారు. ముస్లిం యువత చెడు వ్యసనాలను మాని ఉన్నతమైనటువంటి చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి రాజకీయాల్లో రాణించాలని తమ అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ పిలుపునిచ్చారని గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో జమాతే ఇస్లామీ జిల్లా అధ్యక్షుడు షోయబ్ ఉల్ హఖ్, మీర్ ఖాజీమ్ అలీ, పార్టీ నాయకులు సుమేర్ ఆజాద్, రజియుద్దీన్, లియాఖాత్ అలీ మోసిన్, నౌమాన్, వహీద్, బాసిత్, నాజిద్, ఆమేర్, షానవాజ్, అద్నాన్, రేహన్, జిదాన్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడే కొండగట్టుకు జనసేనాని



- రూ.35 కోట్ల టీటీడీ నిధులతో అభివృద్ధి పనులు
- హామీ నెరవేర్చుకున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- ఏర్పాటు పూర్తి చేసిన అధికార యంత్రాంగం
- 1100 మంది పోలీసులతో భారీ భద్రత

**చురకలు ప్రతినిధి, జగిత్యాల / మల్యాల, జనవరి 2 :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేడు కొండగట్టు పర్యటనకు రానున్నారు. గతంలో హామీ ఇచ్చిన విధంగా 100 గదుల నిర్మాణానికి నేడు భూమి పూజ చేయనున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కొండగట్టు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

**35 కోట్ల టీటీడీ నిధులు...**

గతంలో వారాహి పూజ సందర్భంగా కొండగట్టుకు వచ్చిన పవన్ కళ్యాణ్ కు నాయకులు, అధికారులు, అర్చకులు కొండగట్టులో కావలసిన సదుపాయాల గురించి విన్నవించుకున్నారు. ఇందులో భాగంగా 35.19 కోట్ల టీటీడీ నిధులను డిప్యూటీ సీఎం హోదాలో మంజూరు చేశారు. వంద గదులతో భక్తుల కోసం ధర్మశాల, 2000 మంది ఒకేసారి దీక్ష విరమణ చేసే విధంగా మాల విరమణ మండపం

2లో

### కరీంనగర్ మున్సిపల్ కౌన్సిల్ పై
## ఎంఐఎం జెండా ఎగురవేస్తాం

- 8మంది కౌన్సిలర్లను గెలిపిస్తే జగిత్యాల తిరుగులేని శక్తిగా ఎంఐఎం పార్టీ
- నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, జనవరి 2 :** తెలంగాణ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న ఎంఐఎం పార్టీదే మాత్రమే సూపర్ పవర్ అని, ఎంఐఎం మద్దతు లేనిదే ఆకు కూడా కదలదని,రాష్ట్ర రాజకీయాల్లో ఎంఐఎం పార్టీ క్రియాశీలక పాత్ర పోషిస్తుందని, భవిష్యత్తులో ఎంఐఎం పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా శ్రమించాలని,హైదరాబాద్ నాంపల్లి ఎమ్మెల్యే,యూత్ ఐకాన్ మాజీద్ హుస్సేన్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సదస్సులో మాజీద్ హుస్సేన్ మాట్లాడారు. ఈ దేశం అందరిదని ఈ దేశంలో అందరికీ సర్వసమాన హక్కులు ఉన్నాయని, ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ దేశవ్యాప్తంగా దళిత, ముస్లింల అభ్యున్నతి కోసం బడుగు బలహీన వర్గాల

2లో

### ఏపి డిప్యూటి సీఎం
## పవన్ కళ్యాణ్ పర్యటనకు పటిష్ట బందోబస్తు

- 1200 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో బందోబస్తు
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల/ మల్యాల, జనవరి 2 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు పర్యటన సందర్భంగా శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా 1200 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కొత్త సురేష్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన బందోబస్తు బ్రీఫింగ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని, సంబంధిత అధికారులు, పోలీస్ సిబ్బందికి పూర్తి వివరాలతో బ్రీఫింగ్ నిర్వహించారు. పర్యటన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తును సెక్టార్ల గా విభజించి అదనపు ఎస్పీ స్థాయి అధికారులను బాధ్యులుగా నియమించడం జరిగిందన్నారు. ప్రతి అధికారి,సిబ్బంది తమకు కేటాయించిన విధులను అత్యంత అప్రమత్తతతో నిర్వర్తించాలని సూచించారు. పర్యటనకు సంబంధించిన రూట్

2లో

## జగిత్యాల వైద్యుడికి అరుదైన అవకాశం



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 2 :** జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు, సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ భీమనాతిని శంకర్ కు అరుదైన అవకాశం దక్కింది. మెడిసిన్ అప్డేట్ 2026 వైద్య గ్రంథంలో డాక్టర్ శంకర్ వ్యాసం ప్రచురితమైంది. వైద్య రంగంలో కొత్త కొత్త అంశాలు, ఆవిష్కరణలతో ప్రతి సంవత్సరం న్యూఢిల్లీలోని జేపీ బ్రదర్స్ ద్వారా ప్రచురితమయ్యే మెడిసిన్ అప్డేట్ 2026 వైద్య గ్రంథంలో డాక్టర్ శంకర్ వ్రాసిన శ్వాసకోశ ఉబ్బస వ్యాధులు – ఆధునిక చికిత్స పద్ధతులు అనే వ్యాసం ప్రచురితమైంది. ఈ వైద్య గ్రంథాన్ని ఈనెల 29న బీహార్ రాజధాని పాట్నాలో జరిగే ఫిజీషియన్ల జాతీయ సదస్సులో ఆవిష్కరించనున్నారు. ఇలాంటి అరుదైన అవకాశం దక్కడంతో డాక్టర్ శంకర్ ఈ సందర్భంగా తన గురువులకు, సహచర వైద్య మిత్రులకు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వైద్య వృత్తిలో ఉండే ప్రతి వ్యక్తికి ఉపయోగపడే వైద్య గ్రంథంలో జగిత్యాల ప్రాంతానికి చెందిన డాక్టర్ శంకర్ వ్యాసం ప్రచురితమవడం పట్ల పలువురు వైద్యులు డాక్టర్ శంకర్ ను అభినందించారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 2 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన బేబీ ఆరాధ్య పుట్టినరోజు వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. మాజీ సింగల్ విండో చైర్మన్ సుతారి రాజేందర్ మనుమరాలు కమాన్ పూర్ వార్డు సభ్యుడు కాంగ్రెస్ నాయకుడు పంజా సాయిరాం లక్ష్మీప్రియ దంపతుల చిన్నారి బేబీ ఆరాధ్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు గాను స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, మాజీ సింగల్ విండో చైర్మన్లు ఇనగంటి భాస్కరరావు, కొత్త శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం, ఉప సర్పంచ్ రఫిక్ సోహెల్, నాయకులు ఇనగంటి రామారావు గడప కృష్ణమూర్తి లల్లు మల్యాల మహేష్ తదితరులు పాల్గొని ఆశీర్వదించి అక్షింతలు చల్లారు.

## ఖమ్మంకు ప్రత్యేక బస్సు ఏర్పాటు

**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 2 :** టెట్ పరీక్ష ఆదివారం జనవరి 4న జరగనున్న నేపథ్యంలో పరీక్ష రాస్తున్న అభ్యర్థుల విన్నపం మేరకు జగిత్యాల నుండి ఖమ్మంకు ప్రత్యేక బస్సును ఏర్పాటు చేసినట్లు జగిత్యాల డిపో మేనేజర్ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ జగిత్యాల టెట్ పరీక్ష అభ్యర్థులకు ఖమ్మం జిల్లాలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారని, అభ్యర్థులు ఖమ్మంకు వెళ్లడానికి ఆర్టిసి ఆధ్వర్యంలో నేడు రాత్రి 11.30 గంటలకు ప్రత్యేక బస్సును ఏర్పాటు చేశామని, ఈ సదుపాయాన్ని టెట్ పరీక్ష రాసే అభ్యర్థులు వినియోగించుకోవాలని సూచించారు.

## సీఎం వ్యాఖ్యలపై సుమోటోగా కేసు నమోదు చేయాలి

**-మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 2 :** మాజీ సీఎం కేసిఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావులపై సీఎం రేవంత్రెడ్డి ఇటీవలే చేసిన వ్యాఖ్యలపై సుమోటోగా కేసు నమోదు చేయాలని మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ సీఎం రేవంత్రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నియంతలా వ్యవహరిస్తున్నారని, ఆయన మాట్లాడే భాషను తెలంగాణ సమాజం గమనిస్తుందని, సీఎం చేసిన వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం లో వెనుకబడుతుంటే సీఎం మాత్రం ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని డిమాండ్ చేశారు.

# కరీంనగర్ మున్సిపల్ కౌన్సిల్ పై ఎంఐఎం జెండా ఎగురవేస్తాం

**మొదటి పేజీ తరువాయి...** గొంతుకగా పార్లమెంట్ వేదికగా పోరాడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. దేశంలో ఏమూలకు ఎలాంటి అన్యాయం జరిగిన పేదల పక్షాన పార్లమెంట్లో అధికార పక్షాన్ని నిలదీసిన దమ్మున్న నాయకుడు బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ అని పేర్కొన్నారు. అందుకే ఎంఐఎం పార్టీని దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు నమ్ముతూ పార్టీని ఆదరిస్తున్నారని చెప్పారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాల నుంచి 10స్థానాల్లో ఎంఐఎం పార్టీ పోటీ చేయబోతుందని, కనీసం 8స్థానాల్లో విజయం సాధించి మున్సిపల్ కౌన్సిల్ పై ఎంఐఎం పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు. పేదల అభ్యున్నతి కోసం, దళిత, ముస్లిం, బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా సమాజ హితం కోసం ఎంఐఎం పార్టీ విశేషంగా కృషి చేస్తుందన్నారు. ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ నగరంలో ఎంఐఎం పార్టీలో నిబద్ధత కలిగిన వ్యక్తులకు, పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే యువకులకు, ఎంఐఎం పార్టీలో ఎప్పుడు తలుపులు తెరిచి ఉంటాయని చెప్పారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు గుర్రాలను అన్వేషించి, పార్టీ ద్వారా ప్రత్యేక టీమ్ తో సర్వే నిర్వహించి, సర్వే ఆధారంగా, ప్రజా మద్దతు ఉన్న నేతకు, ప్రజలు కోరుకున్న వారికి టికెట్లు కేటాయిస్తామన్నారు. ఆయా డివిజన్లో మెజారిటీ ప్రజల అభీష్టం మేరకే కౌన్సిలర్ టికెట్ల కేటాయింపు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో జగిత్యాల, కరీంనగర్ ఎంఐఎం పార్టీ నాయకులు, సమీరుద్దీన్ ఆజాద్, మాజీ కౌన్సిలర్ రజి, శానవాజ్ ఖాన్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# నేడే కొండగట్టుకు జనసేనాని

**మొదటి పేజీ తరువాయి...** లాంటి నిర్మాణాలు చేపట్టనున్నారు.

**కొండగట్టు అంజన్న పైన నమ్మకం......**

సినీ హీరో, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కొండగట్టు అంజన్న అంటే అపారమైన భక్తి. ఇందులో భాగంగా ఇప్పటికే నాలుగు సార్లు అంజనను దర్శించుకున్నారు. గతంలో కొండగట్టుకు వచ్చి వెళుతుండగా కరెంట్ షాక్ ప్రమాదం నుండి బయటపడడంతో అంజన్న దయతోనే తాను ప్రాణాలతో బతికున్నట్లు పలుమార్లు పవన్ కళ్యాణ్ తెలిపారు. పార్టీ స్థాపించిన అనంతరం ప్రత్యేకంగా ఎన్నికల కోసం ప్రచార రథం వారాహి వాహనాన్ని సిద్ధం చేశారు. దీని పూజకు కొండగట్టుకు వచ్చి వాహన పూజ జరిపించుకొని ఆంధ్ర వెళ్లారు. అదే వాహనం పైన ప్రచారం చేసిన పవన్ కళ్యాణ్ 100 శాతం సీట్లతో విజయం సాధించారు. వారాహి పూజ సమయంలో కొండగట్టుకు వచ్చినప్పుడు అప్పుడు అధికారులు నాయకులు నిధుల మంజూరి కోసం కోరగా టీటీడీ నిధులను మంజూరు చేసి వాటి పనులు ప్రారంభించడానికి నేడు కొండగట్టుకు వస్తున్నారు.

**ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు.....**

పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా అధికారులు అన్ని ఏర్పాటు చేశారు. హైదరాబాదు నుండి హెలికాప్టర్ ద్వారా కొండగట్టు సమీపంలో ఉన్న జేఎన్టీయూ కాలేజీకి చేరుకుంటారు. అక్కడ నుండి రోడ్డు మార్గం ద్వారా కొండగట్టుకు చేరుకొని అంజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం ఘాట్ రోడ్డులో 100 గదుల కోసం నిర్మిస్తున్న స్థలం వద్ద భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ప్రారంభిస్తారు. అక్కడి నుండి కొండగట్టు సమీపంలోని బృందావనం రిసార్ట్ కు వెళ్లి జనసేన పార్టీ నాయకులతో అభిమానులతో చర్చలు జరుపుతారు. అనంతరం రోడ్డు మార్గ ద్వారా జేఎన్టీయూ కు వెళ్లి అక్కడ నుండి హైదరాబాద్ కు తిరిగి వెళ్ళనున్నారు. పవన్ కళ్యాణ్ కోసం ప్రత్యేకంగా రూమ్ సిద్ధం చేసినట్లు బృందావనం రిసార్ట్ యజమాని కొండల్ రావు తెలిపారు. 9 గంటలకు ప్రారంభమయ్యే పవన్ కళ్యాణ్ పర్యటన మధ్యాహ్నం రెండు గంటల వరకు ముగుస్తుందని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి ఎండోమెంట్ పోలీస్ శాఖ. అధికారులు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నారు. 1100 నుండి పోలీసులతో భారీగా భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్ లు తెలిపారు. శుక్రవారం జేఎన్టీయూ కాలేజీలోని హెలీ ప్యాడ్ ను, కొండగట్టు ఆలయ పరిసరాలను, శిలాఫలకం ప్రారంభించే స్థలాన్ని, ఎస్పీఅశోక్ కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్‌లు కలిసి సరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# హుజురాబాద్ మున్సిపాలిటీ కాషాయ కైవసం కావాలి

**-బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రాల నిర్మల రెడ్డి**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 2 :** హుజురాబాద్ మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగరేయాలని, ఇందుకు కార్యకర్తలు ఐకృతతో పనిచేయాలని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రాల నిర్మల రెడ్డి పిలుపునిచ్చారు. బీజేపీ హుజూరాబాద్ పట్టణ శాఖ సమావేశం శుక్రవారం దర్శిని ఫంక్షన్ హాల్ లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన నిర్మల రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ప్రజలంతా బీజేపీపై విశ్వాసంతో ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టణంలో బీజేపీ క్యాడర్ బలంగా ఉందని, గతంలోనే ఐదు సీట్లకు పైగా సాధించిన్న విషయం ఆమె గుర్తు చేసారు. పార్టీ శ్రేణులు విభేదాలు పక్కనబెట్టాలని, పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని నిర్మలరెడ్డి పిలుపునిచ్చారు. గతంలో మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీకి పట్టం కట్టినప్పటికీ ప్రజాసమస్యలను పరిష్కరించడంలో ఆ పార్టీ నేతలు విఫలమయ్యారని, ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కోరారు. ఈ సారి బీజేపీకి పట్టం కడితే.. కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారంతో కోట్లాది రూపాయల నిధులు కేంద్రం నుండి తీసుకురావచ్చని, అభివృద్ధి చేసుకోవచ్చనే విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కోరారు.

తప్పులతడకగా ఓటర్ల జాబితా : బీజేపీ ఆరోపణ ఇటీవల ఎన్నికల అధికారులు విడుదల చేసిన హుజూరాబాద్ మున్సిపల్ ఓటర్ల ముసాయిదా జాబితాలో అనేక తప్పులు ఉన్నాయని, వాటిని వెంటనే సవరించాలని కోరుతూ.. బీజేపీ నేతలు స్థానిక మున్సిపల్ కమిషనర్ కె సమ్మయ్యకు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెరుగు రాజిరెడ్డి, కేసరి శేషయ్య, మాజీ సర్పంచ్ పోతుల సంజీవ్, పల్లె వీరయ్య, గూడూరి రామిరెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, పట్టణ మాజీ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, తాజా మాజీ కౌన్సిలర్ వెంకటరెడ్డి, నల్ల సుమన్, జిల్లా నాయకులు, పట్టణ ప్రజా ప్రతినిధులు, శక్తి కేంద్రం ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు

### ఏపి డిప్యూటీ సీఎం

# పవన్ కళ్యాణ్ పర్యటనకు పటిష్ట బందోబస్తు

**మొదటి పేజీ తరువాయి...** మ్యాప్, వాహనాల రాకపోకలు, పార్కింగ్ ప్రదేశాలు, హెలిప్యాడ్ ప్రాంతాలు, కీలక కూడళ్ల వద్ద భద్రతా ఏర్పాట్ల గురించి జిల్లా ఎస్పీ సవివరంగా వివరించారు. ముఖ్యంగా ట్రాఫిక్ నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని ఆదేశించారు. వీఐపీ వెళ్ళే మార్గాలలో ప్రత్యేక భద్రత ఏర్పాటు చేయడంతో పాటు సీసీటీవీ కెమెరాల ద్వారా నిఘా కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి అధికారి బందోబస్తు కేటాయించిన ప్రాంతంపై పూర్తి అవగాహన మరియు చేయవలసిన డ్యూటీ గురించి పూర్తిగా తెలిసి ఉండాలన్నారు. ఏదైనా సందేహం ఉంటే సంబంధిత అధికారులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ప్రజలు, అభిమానులు పోలీసుల సూచనలు పాటిస్తూ సహకరించాలని, పర్యటనను సజావుగా నిర్వహించేందుకు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు భీమ్ రావు, శ్రీనివాస్, డిఎస్పీలు వెంకటరమణ, రఘు చందర్, రాములు, ఇతర జిల్లా నుంచి వచ్చిన డిఎస్పీలు సీఐలు, ఎస్సైలు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపి డిప్యూటీ సీఎం పర్యటనకు...

**మొదటి పేజీ తరువాయి...** ఆంక్షలు, మరియు పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని అధికారులను ఆదే శించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజు గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డిఆర్డి నో రఘువరన్, ఆర్ అండ్‌బి ఈఈ శ్రీనివాస్, డీఎస్పీరఘుచందర్, ఆలయ ఈ.వో.,ట్రైనిడిప్యూటీ కలెక్టర్ హరిణిల తో పాటు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో పోటీతత్వంతో పాటు స్నేహభావం పెరుగుతుంది

**-ఆర్మూర్ కోర్టు పిపి గుడ్ల రామకృష్ణ**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (02) :** క్రీడలతో పోటీతత్వం తోపాటు స్నేహభావం పెరుగుతుంది. ఆర్మూర్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూషన్ అదికారి గుడ్ల రామక ృష్ణఅన్నారు.శు క్రవారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో వేములకుర్తి క్రికెట్ టిం సభ్యులకు



క్రికెట్ కిట్టును అందచేశారు. ఈసందర్భంగా పిపి రామకృష్ణ మాట్లాడుతూ యువత క్రిడలతో శారీరక దృఢత్వం పెంపోందిచుకోని,క్రికెట్, కబడ్డీ,వాలిబాల్ లాంటి అటాలు అడుతు స్నెహభావం పెంపోందిచుకోవాలి. యువత తాము ఎంచుకున్న లక్షం దిశగా పయనించాలి.చెడుఅలవాట్లకు దురంగా ఉండాలని పిపి యువకులకు సుచనలు చేశారు.అనతరం యువకులు పిపినీ శాలువాతో సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో నాయకులు రాధరవు ప్రభాకర్, కారం ఇంద్రయ్య,వేములకుర్తి క్రికెట్ టిం సభ్యులు పట్నం నవిన్,అరె సురేందర్, గోడిసెల వెంకటేష్,అన్నారవు రాకేశ్, అరె అరుణ్ ,అందుగుల ప్రవిణ్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం

**చురకలు విలేఖరి,జగిత్యాల, జనవరి, 02 :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, రోటరీ క్లబ్ మరియు జగిత్యాల క్లబ్ సహకారంతో రక్తదాన శిబిరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, రోటరీ క్లబ్ ఆఫ్ జగిత్యాల సెంట్రల్ ఆధ్వర్యం లో జగిత్యాల క్లబ్ సహకారంతో క్లబ్ ఆవరణలో శుక్రవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ వైద్యులు డాక్టర్ దీపిక విజయ్, జగిత్యాల క్లబ్ కార్యదర్శి రాంగోపాల్ రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి మంచాల కృష్ణ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సిరిసిల్ల శ్రీనివాస్, సభ్యులు కొమురవెల్లి వేణుగోపాల్ ఆంటోనీ ముత్తు, రోటరీ క్లబ్ అధ్యక్షుడు అధ్యక్షులు ఏవి ఎల్ ఎన్ చారి కార్యదర్శి రాజు సభ్యులు టీవీ సూర్యం, ఈఎన్టీ వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు మరియు జగిత్యాల క్లబ్ జాయింట్ సెక్రెటరీ సామ హేమందర్ రెడ్డి, ట్రెజరర్ ఏ. వెంకటరమణ, క్రీడా కార్యదర్శి పి.అమిత్ కుమార్, సభ్యులు సంజయ్ సామ్రాట్,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియన్ నేవీ క్లాసెస్ సొసైటీ రోటరీ క్లబ్ జగిత్యాల క్లబ్ సమీకంగా నిర్వహి స్తున్న సామాజిక కార్యక్రమాలు ప్రజలు ఉపయోగకరమైనవని వివరించారు ప్రధానంగా రక్తదాన శిబిరం ఎంతో మంది ప్రాణాలు కాపాడే కార్యక్రమం అని అన్నారు ఇటీవల తమ సంయుక్తం గా నిర్వహించిన దివ్యాంగులకు జైపూర్ కృత్రిమ కాలు అందజేసే కార్యక్రమంలో 86 మంది లబ్ధి పొందారని అన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో 73 సార్లు ఇప్పటివరకు రక్తదానం చేసిన కనపర్తి రవి అనే యువకుడిని డాక్టర్ దీపికతో పాటు రెడ్ క్రాస్, రోటరీ మరియు క్లబ్ సభ్యులు అభినందించారు.

# హత్యకేసులో నిందితుల అరెస్టు

**-వివరాలు వెల్లడించిన టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 2 :**

జగిత్యాల పట్టణంలోని కరీంనగర్ రోడ్డు వద్ద డిసెంబర్ 31న కొలగాని అంజయ్యను హత్య చేసిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్ తెలిపారు. శు



క్రవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని గోవిందుపల్లెకు చెందిన కొలగాని అంజయ్య మహాలక్ష్మి మెస్ నిర్వహిస్తూ చీటిల వ్యాపారం చేస్తూ జీవనాన్ని కొనసాగించే వాడని, బాసోసి శ్రీనివాస్ అనే వ్యక్తి కొలగాని అంజయ్య వద్ద చీటి డబ్బులు తీసుకొని కిస్తీలు కట్టకపోవడం తో కిస్తీ డబ్బులు కట్టాలని బాసోజి శ్రీనివాస్ కోరగా, బుధవారం డిసెంబర్ 31న బాసోజి శ్రీనివాస్ అతని కుమారుడు బాసోసి వేణుచారి ఇద్దరు పథకం ప్రకారం అంజయ్యను కరీంనగర్ రోడ్డులోని సామ్సంగ్ ప్లాజా వద్దకు పిలిపించి అతనిపై విచక్షణ రహితంగా దాడి చేశారు. ఈదాడిలో అంజయ్య ప్రాణాలు కోల్పోగా, అంజయ్య భార్య కొలగాని పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శుక్రవారం నిందితులైన బాసోజి శ్రీనివాస్, వేణు చారిలను లింగంపేట వద్ద అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు.

## పలువురిని పరామర్శించిన రాంసుధాకర్



**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 2 :** ధర్మపురి మండలంలోని జైన గ్రామానికి చెందిన కొక్కెరకాని పోషిరెడ్డి, బుద్దేష్ పల్లె గ్రామానికి చెందిన జాడి మనోహర్ కుటుంబాలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామెరా రాంసుధాకర్ శుక్రవారం పరామర్శించారు. మనోహర్ కుటుంబానికి ఆర్ధిక సహాయం అందించారు. గత నెల 12న ఇరాక్ లో గుండెపోటుతో మృతి చెందిన కొక్కిర కాని పోషి రెడ్డి మృత దేహాన్ని అధికారులతో మాట్లాడి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసు కెల్లి వీలైనంత తొందరగా ఇంటికి చేరేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట ధర్మపురి మండల అధ్యక్షులు కమలపూర్ సర్పంచ్ కుమ్మరి తిరుపతి, నల్లవెల్లి సుజనరెడ్డి మాజీ మండల అధ్యక్షులు సంగేవు గంగారం, జైన కోసునూర్ పల్లె గల్ఫ్ సమితి గౌరవ అధ్యక్షులు మధుసూదన్, జెల్లా వినోద్ రంగు శ్రీదర్, కోరుట్ల మల్లికార్జున్ , రాజేష్ రగుల కాంతన్న కుసున పెల్లి లత రాజేశం, ఆశవ్వ తదితరులున్నారు.

## అంగన్వాడీలో అక్షరాభ్యాసం, అన్నప్రాసన



**చురకలు విలేకరి,మెట్పల్లి రూరల్, జనవరి 2 :** మెట్పల్లి మండలంలోని ఆత్మనగర్,ఆత్మకూర్,చౌలమద్ది గ్రామా ల్లో శుక్రవారం అంగన్వాడి కేంద్రాలలో అక్షరాభ్యాసం,అన్నప్రసన్న కార్యక్రమా లను అంగన్వాడి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు ఆరు నెలలు పైబడిన పిల్లలకు,మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం అన్న ప్రసన్న కార్యక్రమాన్ని నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గ సర్పంచ్, ఉప సర్పంచ్లు జరిపించారు. అనంతరం పిల్లలతో సరదాగా ఆట పాటలతో అలరించి బాలింతలకు బాలామృతం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు చిలివేరి విజయ, చిట్యాల రాజారాం, కే భారతి, ఉపసర్పంచులు తిరుపతి.రాజేశ్వర్ రెడ్డి, కార్యదర్శిలు నిజాముద్దీన్, రవికుమార్, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాప్రతినిధులకు సన్మానం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (02) :** ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలలో ప్రజలందరి ఆదరాభిమానాలతో భారీమెజారిటీతో ఇబ్రహీంపట్నం గ్రామ పంచాయతీ సర్పంచ్గా ఎన్నికైన బద్ధం గోపి ని,ఉపసర్పంచ్గా ఎన్నికైన నాంపల్లి రమేష్ని,అలాగే వివిధ వార్డు సభ్యులను శు క్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మ్యాకల రాజన్న,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి విజయలక్ష్మి, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.ప్రధానోపాధ్యాయులు,సర్పంచ్,ఉపసర్పంచ్ గార్ల చేతుల మీదుగా స్టూడెంట్ కౌన్సిల్ స్కూల్ ఎలెక్షన్స్ నోటిఫికేషన్ విడుదల చేసారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యాభిమానులు,పాఠశాల శ్రేయోభిలాషులుగా పాఠశాల ప్రగతికి తోడ్పాటునందిం చాలని కోరగానే గ్రామ అభివ ృద్ధిలో భాగమైన పాఠశాల అభివృద్ధిలో తనవంతు కృషి చేస్తూ చేయూత నందిస్తానని సర్పంచ్ గారు హామీ ఇచ్చారు.తదుపరి ప్రజాప్రతినిధులు పాఠశాల లోని సైన్స్ ల్యాబ్,గ్రంథాలయాన్ని సందర్శించి ఉపాధ్యాయులను అభినందించారు .పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

## ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి

**-అడిషనల్ డిఆర్డిఓ మదన్మోహన్**



**చురకలు విలేకరి, రాయికల్, జనవరి 2 :** రాయికల్ గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వం చేపట్టే ఉపాధి హామీ పథకంను సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ డిఆర్డిఓ మదన్మోహన్ అన్నారు.శుక్రవారం రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ సదస్సుకు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి కల్పన కోసం ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, ఎంపీఓ సుష్మ,క్యూ సి మల్లికార్జున్, ఎస్ఆర్పి దేవేందర్,ఏపీ ఓ దివ్య పాల్గొన్నారు.

## పలు సమస్యలపై అధికారులకు వినతి



**చురకలు విలేకరి,రాయికల్,జనవరి 2 :** రాయికల్ మండలం చివరి గ్రామాలైన కట్కాపూర్,దావన్పల్లి, వస్తాపూర్, కైరి గూడెం గ్రామాల సర్పంచులు పలు సమస్యల పై జిల్లా కేంద్రంలో అధికారులకు శుక్రవారం వినతి పత్రాలు అందించారు. గత నాలుగు సంవత్సరాల నుండి రాయికల్- ధావన పెల్లి గ్రామాలకు బస్సు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని జగిత్యాల్ డిపో మేనేజర్ కు. కట్కాపూర్, దావన్ పెల్లి. వస్తాపూర్, ఆల్యానాయక్ తండ గ్రామాల చివరి ఆయకట్టకు ఎస్సారెస్పీ నీరు చేరేందుకు కెనాల్ వెడల్పు పెంచాలని ఎస్సారెస్పీ ఎస్ ఈ కి, కట్కాపూర్ ను కేంద్రంగా చేసుకొని నూతన ప్రాథమిక సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని డి సి ఓ కు వినతి పత్రాలు అందించారు. ఆటవి గ్రామాల సమస్యలపై అధికారులకు వినతి పత్రాలు అందించగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్కాపూర్, దావన్ పెల్లి, వస్తాపూర్, కైరెగూడెం గ్రామాల సర్పంచులు పడాల పూర్ణిమ తిరుపతి, మాలవత్ ప్రసాద్, తిరుపతి, కుర్ర మల్లవ్వ, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో అన్ని వ్యాధులకు ఉచిత ఆపరేషన్లు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 2 :** లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు పూదరి దత్తాగౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని ప్రముఖ కార్పోరేట్ ఆసుపత్రిలో జనవరి 5వ తేదీ (సోమవారం) రోజున అన్ని రకాల వ్యాధులకు,ముఖ్యంగా ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులకు కూడా ఉచిత ఆపరేషన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో క్యాన్సర్,థైరాయిడ్,గుండె, మెదడు,



లివర్,కిడ్నీ,కళ్ళు,ముక్కు,చెవి,నరాల సంబంధిత వ్యాధులు,రొమ్ము గడ్డలు, చీము గడ్డలు,హెర్నియా, సెల్యులైటిస్ ,హైడ్రోసీల్, పిత్తాశయం,ఫిస్టులా,పైల్స్, ఫిషర్,కొవ్వు గడ్డలు,గర్భసంచి సంబంధిత వ్యాధులు,చిన్న పిల్లలకు సంబంధించిన వ్యాధులతో పాటు శరీరంలోని అన్ని అవయవాలకు సంబంధించిన శస్త్రచికిత్సలు పూర్తిగా ఉచితంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఆపరేషన్ చేయించుకునే రోగులకు ఉచిత భోజన వసతులు కూడా కల్పించనున్నట్లు తెలిపారు.వ్యాధి తీవ్రతను బట్టి రోగులను రెండు నుంచి మూడు రోజులపాటు ఆసుపత్రిలో ఉంచి మెరుగైన చికిత్సఅందించనున్నట్లు పేర్కొన్నారు.ఈ ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలనుకునే వారు తప్పనిసరిగా ఆధార్ కార్డ్ కలర్ జిరాక్స్,3 కలర్ ఫోటోలు, రేషన్ కార్డ్ కలర్ జిరాక్స్ తీసుకురావాలని నిర్వాహకులు సూచించారు.మరిన్ని వివరాల కోసం 9652664118 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# అంగన్వాడి భవనానికి భూమి పూజ

**చురకలు ప్రతినిది ఎల్లారెడ్డి పేట జనవరి 02 :**

ఎల్లారెడ్డిపేట మండలం లోని రాజన్నపేట గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణానికి శుక్రవారం స్థానిక సర్పంచ్ కల్లూరి బాపిరెడ్డి తో పాటు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేర బేగం భూమి పూజ చేశారు ఈ సందరరేగా మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వ పరంగా ఎలాంటి ఇబ్బంది రాకుండా నిధులను మంజూరు చేయిస్తామని అన్నారు ఎల్లారెడ్డిపేట అంగన్వాడి సెంటర్ ఒక్కటి మినహాయించుకుని



మిగతా అన్ని కూడా స్లాబ్ లెవల్ వరకు దగ్గరికి రావడం జరిగిందన్నారు ఎల్లారెడ్డిపేట మండలానికి 14 అంగన్వాడి సెంటర్లు మంజూరు కాగా ప్రస్తుతం 13 అంగన్వాడీలు వివిధ దశలలో ఉన్నాయన్నారు ఇటీవల కాలంలో ఎన్నికల మూలంగా ఆలస్య మైందన్నారు ఎల్లారెడ్డిపేట అంగన్వాడి సెంటర్ కు త్వరలోనే భూమి పూజ జరుగుతుందన్నారు సిరిసిల్ల నియోజక వర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అంగన్వాడి భవనాలను మంజూరు చేయించడం జరిగిందన్నారు ఇంకా ఎక్కడైనా విద్యార్థులకు భవనం లేక ఇబ్బందులు పడితే మా దృష్టికి తీసుకువస్తే వెంటనే మంజూరి చేయిస్తామని అన్నారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి హరిదాస్ నగర్ సర్పంచ్ నాగరాజు ఉప సర్పంచ్ యాదగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్.వార్డు సభ్యులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రణాళిక లేని అభివృద్ధి వద్దు

**-తక్షణమే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేయాలి**

**-బీజేపీ నేత చిలారపు పర్వతాలు యాదవ్**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 2 :** పెద్దపల్లి పట్టణంలో మాస్టర్ ప్లాన్ లేకుండా కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టడంపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలారపు పర్వతాలు యాదవ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.పట్టణ అభివృద్ధిపై శుక్రవారం పెద్దపల్లిలో మీడియాతో మాట్లాడిన చిలారపు పర్వతాలు యాదవ్ మాస్టర్ ప్లాన్ అనేది రాబోయే 25-30 ఏళ్ల పట్టణ జీవనానికి బ్లూప్రింట్ అని,అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు పూర్తి కాకుండానే రోడ్లు వేయడం,వర్షాకాలంలో మురుగునీరు రోడ్లపైకి రావడం చూస్తుంటే ప్రజాధనం వృధా అవుతోందనే అనుమానం కలుగుతోందని ఆయన విమర్శించారు. పట్టణ అభివృద్ధి నిబంధనల ప్రకారం జనాభా అంచనా,భూమి వినియోగం, డ్రైనేజీతో కూడిన సమగ్ర మాస్టర్ ప్లాన్ తప్పనిసరి అని,మాస్టర్ ప్లాన్ లేకుండా పనులు చేసిన బాధ్యులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పట్టణంలో పెరుగుతున్న దోమల బెడదకు మురుగునీటి కాలువల వ్యవస్థ వైఫల్యమే ప్రధాన కారణమని, ఓపెన్ డ్రెయిన్లలో మురుగు నీరు నిల్వ ఉండడం వల్ల డెంగ్యూ వంటి ఆరోగ్య సమస్యలు పెరిగే ప్రమాదం ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు తీసుకుంటున్న చర్యలు తాత్కాలికానికే పరిమితమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.



శాశ్వత పరిష్కారం కోసం పూర్తి స్థాయి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ,సరిగ్గా డిజైన్ చేసిన కాలువలు తప్పనిసరని, మున్సిపల్ అధికారులు తక్షణమే మురుగునీటి కాలువల సమగ్ర సర్వే చేసి,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వేగవంతం చేయాలని,ఇకపై ప్లాన్ లేని అభివృద్ధి వద్దు,ప్రజాధనం వృధా చేసే పనులు వద్దు అని హెచ్చరించారు.

# కూచిపూడిలో గిన్నిస్ వరల్డ్ రికార్డు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 2 :** హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఇటీవల నిర్వహించిన భారీ కూచిపూడి నృత్య ప్రదర్శనలో శ్రీ చైతన్య స్కూల్, గోదావరిఖనికు చెందిన విద్యార్థినులు వి. మాన్విత మరియు ఎ. శైషిక గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన బృందంలో భాగస్వాములై అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. నాట్యాచార్యులు దగ్గుల జ్యోతిర్మయి పర్యవేక్షణలో కఠిన సాధనతో కూచిపూడి నృత్యంలో విశేష ప్రతిభను



కనబరిచి ఈ అంతర్జాతీయ గుర్తింపును పొందారు. సంప్రదాయ నృత్య కళలో చిన్న వయసులోనే ఇంతటి ఘనత సాధించడం అభినందనీయమని పలువురు ప్రశంసించారు. ఈ సందర్భం గా శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శుభాకాంక్షలు తెలిపారు.అలాగే మంచిర్యాల జోన్ ఏజీఎం అరవింద్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ బి.నాగరాజు,ఇన్‌చార్జ్ అనిల్ విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ విజయం పాఠశాలకు ,పట్టణానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు.

## ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా గ్రంధాలయ చైర్మన్



**చురకలు ప్రతినిధి,కొత్తపల్లి, జనవరి,02 :** స్టేట్ టీచర్స్ యూనియన్ కొత్తపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ శుక్రవారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో పుస్తక పఠనం, గ్రంథ పఠనం పట్ల ఆసక్తిని పెంపొందించాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో రీడింగ్ కార్నర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.అవసరమైన చోట గ్రంథాలయ నిర్వహణకోసం చరిత్ర,పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందజేయనున్నట్లు తెలియజేశారు.పదవ తరగతి ఫలితాల్లో జిల్లా ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా పూర్వ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఆర్ శ్రీనివాస్, కట్టా రవీంద్రచారి, కొత్తపల్లి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెలిచాల వెంకటస్వామి, తాడూరి మాధవస్వామి, ఎస్టీయూ సీనియర్ నాయకులు కొట్టె లక్ష్మణరావు, చాడ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మా సర్పంచ్ ట్రాక్టర్ డ్రైవర్ అయ్యిండోచ్...చెత్తను సేకరించిండోచ్

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 02 :** ఎల్లారెడ్డిపేట మండలం బుగ్గరాజేశ్వర తండా గ్రామపంచాయతీ సర్పంచ్ అజ్మీర తిరుపతి నాయక్ గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను శుక్రవారం స్వయంగా నడిపి గ్రామంలో చెత్తను సేకరించిండోచ్ ఈ సందర్భం



గా సర్పంచ్ తిరుపతి నాయక్ మాట్లాడుతూ ట్రాక్టర్ డ్రైవర్‌కు జ్వరం రావడంతో తానే గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ను నడిపి చెత్తను సేకరించినట్లు పేర్కొన్నారు .గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దండమే తన ద్యేయమన్నారు.

## జాతీయ ఉపాధి హామీ పనులను ప్రారంభించిన గొల్లపల్లి సర్పంచ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 02 :** ఎల్లారెడ్డి పేట మండలం గొల్లపెల్లి జక్కుల చెరువు ఆయకట్టు కాలువ పనులను జాతీయ ఉపాధి హామీ పనులను గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ శుక్రవారం ప్రారంబించారు. ఉపసర్పంచ్ పాలకవర్గం గ్రామపంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, ఫీల్డ్ ఆఫీసర్ అంద చంద్రం మాజీ ఉపసర్పంచ్ పెంజర్ల దేవయ్య యాదవ్ ఆయ కట్టు రైతులు పాల్గొన్నారు.ఇట్టి పనులను చెప్పగానే కార్యదర్శి తోటి మాట్లాడి ఒకేరోజులో పనులను ప్రారంభించిన మన గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గారికి ఆయకట్టు రైతులు ధన్యవాదాలు తెలిపారు.

# దేవతలు భువిపై సంచరించే రోజు పుష్య పౌర్ణమి

**-ఈ రోజున చేసే దానధర్మాలు ఎంతో ఫలితాన్ని ఇస్తాయి**
**-శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం చేయడం శ్రేయస్కారం**
**-నేడు పుష్య పౌర్ణమి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 2 :** దేవతలు భువి పై సంచరించే రోజును పుష్య పౌర్ణమి అంటారు.అది శనివారం రోజున భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం జరుగుతుంది.పుష్య నక్షత్రం రోజున వచ్చిన పౌర్ణమి అత్యంత ప్రాముఖ్యత కలిగినది. ఈ రోజున దేవతలు భూమిపై సంచరిస్తారని శాస్త్రాలలో పేర్కొనబడినది. ఈ రోజున చేసే పూజ కానీ దానం కానీ ఎంతో ఫలితాన్ని ఇస్తుంది.ఈరోజు చేసిన పూజ ఫలితంగా ఏడాది మొత్తం శుభం జరుగుతుంది. గ్రహదోషాలు గాని,పితృ దోషాలు గాని, శని దోషాలు కానీ ఉంటే అవి పూర్తిగా తొలగిపోతాయి. ఉదయమే స్నానం చేసి **ఓం నమో శ్రీ నారాయణాయ :** అనే మంత్రాన్ని పఠిస్తూ దైవ పూజ లేదా దైవ దర్శనం చేసుకోవాలి. అలాగే 11 సార్లు ఓం శ్రీ చంద్రాయ నమః అనే మంత్రాన్ని జపించాలి.పుష్య పౌర్ణమి రోజు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరిస్తే ఎంతో ఫలితం దక్కుతుంది. పుత్రుల క్షేమం కోసం ఈ రోజున సూర్య అస్తమయం తర్వాత దేవుని వద్ద దీపం వెలిగించి నా పుత్రులకు ఎలాంటి దోషములు గాని కష్టంగానే నష్టం గానీ కలుగవద్దని ప్రార్థించాలి. ఇలా చేయడం వల్ల కుటుంబంలో శాంతి లభిస్తుంది. ఈరోజున చేసిన దానధర్మాలకు అఖండ ప్రాప్తి లభిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. వైకుంఠ ఏకాదశికి ఎంత ప్రాముఖ్యత ఉందో పుష్య పౌర్ణానికి కూడా అంతే ప్రాముఖ్యత ఉంది. ఈరోజు నా కోపం పూర్తిగా తగ్గించుకోవాలి. దైవ నామస్మరణకే అత్యంత ప్రాధాన్యత నివ్వాలి. పుష్య పూర్ణిమ రోజున ఏ మంచి పని చేసిన సంవత్సరం మొత్తం శుభ ఫలితాలను ఇస్తుంది.

# మహిళా సాధికారత కోసం ప్రతిఒక్కరు పాటుపడాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 2 :** ఈ రోజు ధర్మారం మండలంలోని బొమ్మరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యం లో గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ యొక్క సేవలు,మహిళా హక్కులు, ప్రభుత్వ పథకాలు వాటి వినియోగం, మాదక ద్రవ్యాల వల్ల జరుగుతున్న నష్టాలను తెలియజేయడం జరిగింది. అలాగే పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి వివరిస్తూ ఆడపిల్ల వయస్సు 18 సంవత్సరాలు నిండక ముందే పెళ్ళి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక శారీరక ఆర్థిక అనర్థాలు వివరించడం జరిగింది.అలాగే అంగన్వాడీ సెంటర్-2లో అక్షరాభ్యాసం మరియు అన్నప్రాసన్నం కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీధార రాజకుమార్, పంచాయతీ సెక్రటరీ అజ్మీరా నందులాల్ నాయక్, అంగన్వాడీ అంగన్వాడీ టీచర్లు బుచ్చమ్మ, కవిత, ఏఎన్ఎం డి.అరుంధతి,ఆశాలు కళావతి,స్వప్న,వార్డు మెంబర్లు తిరుపతి, లక్మి గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధికి మారుపేరు శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 2 :** మంథని నియోజకవర్గ అభివృద్ధికి మారుపేరు దుద్దిళ్ల శ్రీధర్ బాబు అని కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు అన్నారు.కమాన్ పూర్ మండలం గుండారం గ్రామ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయాన్ని కి ధూప దీప నైవేద్యానికి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంజూరు చేయించారు. దీంతో శుక్రవారం రోజున కమాన్ పూర్ మండలం గుండారం గ్రామ టప్పు వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిడుగు శంకర్ ఆధ్వర్యంలో శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకాన్ని చేశారు. ఈ సందర్భంగా వైనాల రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అభివ ృద్ధి చెందుతుందని మంథని కి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత దుదిల్ల కుటుంబానికి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు, అడబాల చంద్రయ్య, ఉప సర్పంచ్ అంబీరు రాజేందర్, ఆంజనేయ స్వామి ఆలయ ధర్మకర్తలు దండే సదయ్య, అరిష ఎల్లయ్య, మరియు వార్డు సభ్యుడుదామెర దేవయ్య, పిడుగు సదయ్య, వి ఎస్ ఎస్ రాజేష్, ముకుంద శ్రవణ్,ముధం కొమురయ్య,పిడుగు పోచమల్లు, వడ్లకొండ శ్రీనివాస్, వడ్లకొండ సతీష్,గరిగంటి సదయ్య, సింగం అశోక్, వడ్లకొండ అభిరామ్, తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్ ప్రీతంకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత నత్తి కార్నెల్



**చురకలు ప్రతినిధి,హనుమకొండ, జనవరి 02 :** రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతంకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ కో కన్వీనర్ నత్తి కార్నెల్ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, ఆశయాలు, కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి అవకాశాలను ప్రజలకు వివరించాలని ఆకాంక్షించారు. గత సంవత్సరంలో ప్రజలు చూపిన విశ్వాసం, సహకారం వల్లే అనేక అభివ ృద్ధి కార్యక్రమాలు చేపట్ట గలిగామని ఆయన తెలిపారు. రాబోయే సంవత్సరంలో కూడా ప్రజల సంక్షేమం, గ్రామాల సమగ్ర అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, మహిళల సాధికారత వంటి అంశాలపై మరింత క ృషి చేస్తామని హామీ ఇచ్చారు.చైర్మన్ కు కాంగ్రెస్ నేతలు సాల్వ కప్పి, పులబొక్కెతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ కో కన్వీనర్ నత్తి కార్నెల్ శుభాకాంక్షలు తెలిపారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా టీజీటీఏ అధ్యక్షులుగా తాసిల్దార్ సుజాత





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 02 :** తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ (టిజిటిఏ)రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా తహసిల్దార్ సుజాత నియామితులయ్యారు.అదేవిధంగా తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా వేముగంటి మురళీకృష్ణ నియామకం అయ్యారు.ఈ సందర్భంగా తహసీల్దార్ సుజాతకు డిప్యూటీ తహసీల్దార్ మురళీ కృష్ణకు రెవెన్యూ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## పేదింటి పిల్ల డాక్టర్ అయిన వేళ




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 2 :** కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన డాక్టర్ శ్రీహర్ష ప్రియదర్శిని వైద్య అభ్యాసం పూర్తి చేసుకున్నారు.2021లో ఎంట్రన్స్ రాసి బి హెచ్ ఎంఎస్ లో పూర్తిచేసి పట్టాపుచ్చుకున్నారు. కమాన్ పూర్ గ్రామానికి చెందిన మట్ట మల్లేష్-శారద దంపతు లకు ఇద్దరూ కూతుర్లు ఉన్నారు. ఇందులో పెద్ద కూతురు శ్రీ హర్ష ప్రియదర్శిని వైద్య విద్యాభ్యాసం కోసం ఎంట్రెన్స్ రాసి ర్యాంకు సాధించి ఉచితంగా బిహెచ్ఎంఎస్ విద్యను జియర్ ఇంటిగ్రేటెవి మెడికల్ సర్వీసెస్లో హెూమియోపతి కళాశాల ముచ్చింతల్ హైదరాబాద్లో పూర్తి చేశారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా వైద్య విద్యాభ్యాసం చేసి ఆమె పూర్తి చేశారు. తల్లిదండ్రులు ప్రైవేట్ లో చిన్న ఉద్యోగులు దీంతో వారు తమ పెద్ద కూతురును డాక్టర్ చేయాలని ఉద్దేశంతో చదివించి సఫలీక ృతులయ్యారు. శ్రీ హర్ష ప్రియదర్శిని పట్టుదలతో చదివి డాక్టర్ అయ్యారు. తాను పేదలకు ఉచితంగా వైద్యం చేస్తానని పేర్కొన్నారు.

## లైన్స్ క్లబ్ ద్వారా 5000 అందజేత




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 2 :** కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన మృతురాలు నీళ్ల నర్సక్క కుటుంబానికి శుక్రవారం లైన్స్ క్లబ్ చైర్మన్ సాన రామకృష్ణారెడ్డి 5వేల రూపాయలను అందజేసి మానవత్వం చాటుకున్నారు.నిరుపేద అయిన నర్సక్క గురువారం రాత్రి నర్సక్క కాలినడకన వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం నరసక్కను ఢీకొట్టగా ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.విషయం తెలుసుకున్న సాన రామకృష్ణారెడ్డి తమ వంతుగా లైన్స్ క్లబ్ తరఫున 5000 రూపాయలను అందజేశారు.స్థానిక వివిధ నాయకులు మాజీ ఉపసర్పంచ్ పోల్ దాసరి సాయికుమార్ బొమ్మగాని అనిల్ గౌడ్,చొప్పరి సంతోష్, తదితరులు మృతురాలి పార్టీకి దేవాహాన్ని సందర్శించారు.మా కుటుంబానికి సంతాపం వ్యక్తం చేశారు.

## పొలాల్లో కొండచిలువ కలకలం



**చురకలు విలేఖరి,వీణవంక జనవరి 02 :** వీణవంక మండల కేంద్రంలో నీ పెద్ద మోరి సమీపాన రైతు పంట పొలంలో పొడవైన కొండచిలువ కలకలం సృష్టించింది. రైతు సోదరులు పంట పొలాల్లో బిజీగా ఉన్న సమయంలో ఓడ్లు చెక్కుతుండగా ఒక్కసారిగా కొండచిలువ కనపడగా ,రైతు గెల్లు సందీప్ చాకచక్యంగా కొండచిలువ అని భావించి,వెంటనే సమీపంలో రైతులకు తెలియజేసి ,రోడ్డుపై వేయడం జరిగింది.రైతు తెలిపారు. రైతుల ను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని అన్నారు.

# ఢిల్లీ "ఎయిమ్స్"లో ఎంసి హెచ్ సీటు సాధించిన హుజురాబాద్ విద్యార్థి

**-ఇని సెట్‌లో జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 2 :** హుజురాబాద్ పట్టణానికి చెందిన డా. సాయిప్రీతం ఢిల్లీలో ప్రతిష్టాత్మక విద్యాసంస్థ ఆలిండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) లో పిజి సీటు (ఎంసిహెచ్ యూరాలజీ) సాధించాడు. స్థానిక పట్టణానికి చెందిన విశ్రాంత ప్రభుత్వ



జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిరంశెట్టి వీరయ్య కుమారుడైన పిల్లల వైద్య నిపుణుడు డా. సి భాస్కర్ - మాధవి దంపతుల కుమారుడే డా. సాయి ప్రీతమ్. సాయిప్రీతం ఎంబిబిఎస్, పీజీలో ఎమ్మెస్ జనరల్ సర్జరీ కూడా ఎయిమ్స్ లోనే పూర్తి చేయడం గమహర్హం. తాజాగా జాతీయ స్థాయిలో జరిగిన ఇని-సెట్ (ఇన్స్టిట్యూట్ ఆఫ్ నేషనల్ ఇంపార్టెన్స్ కంబైన్డ్ ఎంట్రన్స్ టెస్ట్) రాసిన సాయి ప్రీతమ్ ఎం సీహెచ్ యూరాలజీ విభాగంలో మొదటి ర్యాంకు సాధించడం విశేషం. వైద్య రంగంలో ఎం సి హెచ్ అనేది ప్రతిష్టాత్మకమైన అత్యున్నత పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సు. ఈ కోర్సు పూర్తి చేసిన వైద్యులు సర్జికల్ విభాగాల్లో నిపుణులుగా, పరిశోధనాత్మక వైద్యులుగా ఉంటారు. దేశంలోనే అత్యున్నత విద్యాసంస్థలో ప్రతిష్టాకమైన కోర్సులో సీటు సాధించిన హుజురాబాద్ వైద్య విద్యార్థి డా. సాయి ప్రీతమ్ ను అందరూ అభినందిస్తున్నారు.

# కొండగట్టు ఆలయ అభివృద్ధికి నిధులు ఇవ్వాలి

**-గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను వెంటనే అమలు చేయాలి**

**-బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్.రమణ**

**చురకలు ప్రతినిధి,జగిత్యాల, జనవరి 2 :** ఉత్తర తెలంగాణలోని అతి పెద్ద దేవాలయం జగిత్యాల జిల్లా కేంద్రానికి అతి చేరువలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయం ప్రధానమైన పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయం గత ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసిఆర్ యాదగిరి గుట్ట, వేములవాడ రాజన్న దేవాలయాలకు అనుగుణంగా ఉండాల



నే భావనతో కొండగట్టు అంజన్న పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేయాలని 100కోట్లతో జీవో కూడా ఇవ్వడం జరిగిందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్.రమణ అన్నారు.శుక్రవారం శాసనమండలిలో కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డెవలప్మెంట్ పనుల నిమిత్తం జీవో ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఇప్పటి వరకు గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేయకపోవడం చాలా బాధాకరమని, 2023 ఫిబ్రవరి 7న ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని పనులను నిలిపివేశారన్నారు. కొండగట్టు పుణ్యక్షేత్రంలోని అంజన్న దేవాలయం పనులను కూడా నిలిపివేశారని, గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను వెంటనే అమలు చె యాలన్నారు. గత ప్రభుత్వం హయాంలో మాజీ సీఎం కేసిఆర్ ప్రభుత్వ పరంగా ఉండే 600 ఎకరాల భూమిని కొండగట్టు దేవాలయ పరిధిలోనికి తీసుకువచ్చి దేవాలయానికి కలెక్టర్ ద్వారా ప్రొసిండింగ్ కాపీ కూడా ఇవ్వడం జరిగిందని, నేటి వరకు అమలు చేయక పోవడం శోచనీయ మని, ప్రస్తుత ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన కొండగట్టు ఆలయ అభివృద్ధిపై స్పష్టమైన కార్యాచరణ కనిపించడం లేదని లక్షలాది మంది భక్తుల విశ్వాసాలకు కేంద్రబిందువైన ఈ ఆలయాన్ని అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం తగదన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను సమీక్షించాలని, ప్రస్తుత ప్రభుత్వం వెంటనే స్పష్టమైన అభివృద్ధి ప్రణాళిక ప్రకటించాలని, ప్రత్యేక నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలన్నారు. రోడ్లు, పార్కింగ్, తాగునీరు, శౌచాలయాలు, క్యూ లైన్, భద్రత,శుభ్రత వంటి మౌలిక సదుపాయాలను తక్షణమే మెరుగు పరచాలని,భక్తుల విశ్వాసాలకు భంగం కలగకుండా,సంప్రదాయాలను కాపాడుతూ,కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వాన్ని కోరారు.

# నాణ్యమైన విద్యాబోధనకై కృషి చేయాలి

**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాజాగౌడ్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 2 :** జగిత్యాల జిల్లాలో ప్రభుత్వ విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతీ ఉపాధ్యా యుడు అంకిత భావంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ రాజా గౌడ్ అన్నారు.స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టియూ) జగిత్యాల జిల్లా శాఖ రూపొందించిన నూతన సంవత్సర టేబుల్ క్యాలెండర్‌ను జిల్లా అదనపు కలెక్టర్ రాజగౌడ్,జిల్లా విద్యాధికారి కె. రాముతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాజగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నత విద్యార్హతలు,శిక్షణ, బోధనా



నైపుణ్యాలు కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని,పేద,బడుగు,బలహీన వర్గాల పిల్లలు ఎక్కువగా ప్రభుత్వ పాఠశాల ల్లోనే చదువుతున్నారని, వారి భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని తెలిపారు.ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ఉపాధ్యా యుల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు.పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు, జగిత్యాల జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానం లో నిలిపేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.ప్రతి పాఠశాల ఒక ఉత్తమ విద్యా కేంద్రంగా మారాలనే దిశగా పనిచేయాలని కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకం సీఎం పోషన్ అభియాన్ అమలులో జగిత్యాల జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానం సాధించడం గర్వకారణం అని పేర్కొన్నారు.ఇది జిల్లా విద్యా శాఖ సమిష్టి కృషికి నిదర్శనమని జిల్లా విద్యాధికారి కె.రాముకు ప్రత్యేకం గా అభినందనలు తెలిపారు.అనంతరం జిల్లా విద్యాధికారి కె.రాము మాట్లా డుతూ ప్రభుత్వం ప్రవేశపెడు తున్న విద్యా సంస్కరణలను సమర్థవంతంగా అమలు చేస్తూ, విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత పెంచేందుకు జిల్లా విద్యా శాఖ కృషి చేస్తోందన్నారు. ఉపాధ్యాయుల సహకారంతో జగిత్యాల జిల్లా విద్యా రంగంలో మరిన్ని విజయాలు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్, జిల్లా అధ్యక్షులు బైరం హరికిరణ్, ప్రధాన కార్యదర్శి పాలెపు శివరామకృష్ణ, ఆర్థిక కార్యదర్శి మేకల ప్రవీణ్, జిల్లా బాధ్యులు బండి శ్రీనివాస్, గుండెల నరేష్, పూర్ణచందర్, తిరుపతి చారి, నంద్యానాయక్ అలాగే వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సిరిపురం రాజేష్, విద్యామని కృష్ణ, కొండెరి గంగాధర్, జమీరొద్దీన్, అన్నం మహేష్, తిరుపతి రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# వేంపేట కార్యదర్శిగా పాకాల రాజు



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జనవరి 2 :** మెట్ పల్లి మండలంలోని వేంపేట్ గ్రామ పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వర్తించినా అశోక్ ఇటీవలే పదవి విరమణ పొందగా శుక్రవారం నూతన పంచాయతీ కార్యదర్శిగా పాకాల రాజు నియమితులయ్యారు. ఈ మేరకు సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ అల్లూరి సురేందర్ రెడ్డి కార్యదర్శి రాజును మర్యాద పూర్వకంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ఎఎస్ యం సువర్ణ డాక్టర్ నాగార్జున, ఆశావర్కర్లు, రైతులు, సిబ్బంది ఉన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన తహసిల్దార్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 2 :** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తదితరులకు అంతర్గాం తహసిల్దార్ పటేల్ శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందరరేగా కోయ శ్రీ హర్ష, కలెక్టర్ పెద్దపల్లి కి, వేణు, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ పెద్దపల్లికి, శ్రీమతి అరుణశ్రీ,అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ పెద్దపెల్లికి,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలంగాణ గెజిటెడ్ అసోసియేషన్ పెద్దపెల్లి తరపున శ్రీ తూము రవిందర్,అధ్యక్షులు మరియు ఎల్. బ్రహ్మానంద రెడ్డి కార్యదర్శి, కె. కరుణాకర్ కోశాధికారి,ఎండి సాజిద్ అలీ ఉపాధ్యక్షులు,వి.రవీంద్రనాథ్ ఆఫీస్ సెక్రటరీ,శ్రీమతి ఆర్.అలేఖ్య పటేల్ సంయుక్త కార్యదర్శి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**-లారీ సీజ్,రిమాండ్‌కు తరలింపు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 02 :** ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక ను లారీలో తరలిస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లోబిల్లాల్ జిల్లా మహబూబా పూర్ గ్రామానికి చెందిన రాహుల్ కుమార్ యాదవ్ లారీ నీ పట్టుకొని కేసు నమోదు చేసి లారీ డ్రైవర్ రాహుల్ కుమార్ యాదవ్ ను అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా రాహుల్ కుమార్ యాదవ్ కు మేజిస్ట్రేట్ 14 రోజుల జ్యూడిషల్ రిమాండ్ విధించినట్లు ఎల్లారెడ్డి పేట ఎస్ ఐ రాహుల్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరు అక్రమంగా ఇసుక రవాణా చేసినావారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కే. రాహుల్ రెడ్డి హెచ్చరించినారు.

# బీదలకు బియ్యం పంపిణీ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 2 :** పాలకుర్తి మండలం కన్నాలలో బీదలకు బియ్యం పంపిణి చేశారు.ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న....మదర్ తెరిసా చెప్పినట్లు..శుక్రవారం ఎసిపి పింగళి ప్రశాంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కన్నాల మొదటి వార్డులో బుజ్జక్కపే కాసర్ల రాజేశ్వరి..ఉచితంగా బియ్యం పంపిణీ....పోలీస్ ఆఫీసర్ ఎక్కడ పనిచేసిన అక్కడ మంచి పేరు సంపాదించుకొని పోలీస్ స్టేషన్‌కి వచ్చే పేదవారికి చాలా వరకు న్యాయం చేసేవారని జమ్మికుంటలో జనగణమన జాతీయ గీతాన్ని ప్రతిరోజు మైకులలో వినిపించి దేశవ్యాప్తంగా మరియు ప్రపంచ వ్యాప్తంగా జాతీయ గీతాన్ని వినిపించిన రికార్డు స ృష్టించడం జరిగింది.. ఇంత మంచి ఆఫీసర్ జన్మదిన వేడుకలులో పాల్గొనడం నాకు చాలా సంతోషంగా ఉందని దేవి లక్ష్మీ నరసయ్య మాట్లాడారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న రెవెన్యూ అధికారులు



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 02 : ఎల్లారెడ్డిపేట మండలం పధిర గ్రామంలో నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రవణ్ పట్టుకున్నారు. ఉదయం 10 గంటల నుండి ఇసుక తరలించేందుకు పర్మిషన్ ఉండగా ఉదయం 5 గంటల నుండి ఇసుకను తరలించడంతో పట్టుకున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.. అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# మైనారిటీ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**-పదవ తరగతి ఉర్దూ మీడియం విద్యార్థులకు ఎంఐఎం పార్టీ తరఫున స్టడీ మెటీరియల్ పంపిణీ**

**-మాజీద్ హుస్సేన్, ఎమ్మెల్యే నాంపల్లి**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జనవరి 02 :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని కింగ్స్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో "సాలార్ ఏ మిల్లత్ ఆల్ ఇన్ వన్ (ఆల్ సబ్జెక్ట్స్ మోడల్ పేపర్ సిరీస్)" పదవ తరగతి ఉర్దూ మీడియం మైనారిటీ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఐఎం పార్టీ నాంపల్లి మాజీ ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎంఐఎం పార్టీ అధ్యక్షులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్,తదితర పార్టీ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు కీర్తిశేషులు సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ సుమారు 25 సంవత్సరాల క్రితమే ఉర్దూ మీడియం మైనారిటీ పదవ తరగతి విద్యార్థుల కోసం స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. అప్పటి నుంచి నిరంతరంగా "సాలార్ ఏ మిల్లత్ ఆల్ ఇన్ వన్ మోడల్ పేపర్ సిరీస్"ను విద్యార్థులకు అందిస్తూ, లక్షలాది మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణులు కావడానికి ఎంఐఎం పార్టీ సహకరిస్తోందన్నారు. విద్యార్థులు పార్టీ తరఫున అందిస్తున్న ఈ కానుకను సద్వినియోగం చేసుకుని రాబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. మొబైల్ ఫోన్‌కు దూరంగా ఉండి, పూర్తిగా చదువుపైనే దృష్టి పెట్టాలని హితవు పలికారు. దేశంలో ముస్లిం మైనారిటీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏకైక పార్టీ ఎంఐఎం అని పేర్కొన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్ర,యూపీ, బీహార్ వంటి రాష్ట్రాల్లోనూ పార్టీ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నదని అన్నారు. కరీంనగర్ జిల్లా ఎంఐఎం పార్టీ అధ్యక్షులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ హైదరాబాద్‌కే పరిమితం కాకుండా యావత్ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు ఎంఐఎం పార్టీ విద్యా సహాయ కార్యక్రమాలు అందిస్తోం దన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యా యులు, విద్యావంతులు,స్కాలర్లు రూపొందించిన ఈ మోడల్ పేపర్ సిరీస్ విద్యార్థులకు ఎంతో ఉపయోగ కరమని, దీన్ని పూర్తిగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు. కోరుట్ల పట్టణ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు ఎం.ఏ. రఫీ మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో అనేక మంది విద్యార్థులు ఈ మోడల్ పేపర్ సిరీస్ ద్వారా అత్యధిక మార్కులు సాధించి ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. ఈ సందరరేగా ఎంఐఎం పార్టీ అధ్యక్షులు బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ,సీనియర్ శాసన సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సమస్యలను గుర్తించి, పార్టీ అధినేతల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా నిధుల మంజూరు,అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాలకు చెందిన ఎంఐఎం పార్టీ నాయకులు అబ్దుల్ వాజిద్,మహమ్మద్ రజీ,సమీర్ ఆజాద్,అబ్దుల్ రహీం,మహమ్మద్ కలీం, మహమ్మద్ నిజాముద్దీన్, మొహమ్మద్ ముజాహిద్ ఖాన్, అబ్దుల్ హాఫీజ్ ఖురేషి, మొహమ్మద్ సల్మాన్,మహమ్మద్ హాజీ, ఎం.ఏ.రషీద్,మహమ్మద్ అక్బర్, మహమ్మద్ సమీర్, తల్హా ఆసీం తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా ఎడ్యుకేషనల్ హబ్..

# గాంధీ నగర్ స్కూల్ భవన్ నిర్మాణానికి 40 లక్షలు మంజూరు చేయించా

**-మరో 20 లక్షల మంజూరుకు కృషి చేస్తా**

**-మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, జనవరి2 :** జగిత్యాల జిల్లా ఎడ్యుకేషనల్ హబ్ రూపుదిద్దుకుందని, గాంధీ నగర్ స్కూల్ భవన్ నిర్మాణానికి 40 లక్షలు మంజూరు చేయించానని, మరో 20 లక్షల మంజూరుకు కృషి చేస్తానని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలోని గాంధీనగర్ పాఠశాల భవన నిర్మాణ పనులను మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు,స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా తరగతి గదులు త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. బాలబాలికలకు మూత్రశాలలు నిర్మించాలని సూచించారు. పాఠశాలలో మూత్రశాలలు పూర్తి చేయాలని,ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఎదగాలన్నారు. మధ్యాహ్న భోజనం పెడుతున్నారా...ఎక్కడ వంట చేస్తున్నారు అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యా అన్నింటికీ మూలం...విద్యా ఉపాధి కల్పనకు ఆధారమని,బాలికలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారనీ, ఆడపిల్లలు అన్నింటినీ అర్థం చేసుకుంటారన్నారు. స్థలం కొనుగోలు చేసి, గాంధీ నగర్ పాఠశాల ఏర్పాటు చేశామని, రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా జగిత్యాలలో ప్రభుత్వ పాఠశాలలను నూరుశాతం స్వంత భవనాల్లో నిర్మించానన్నారు. పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య తరగతుల వారీగా ఎంత మంది ఉన్నారని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం తరగతులు నిర్వహిస్తున్న భవనం పై మరో అంతస్తు నిర్మాణం కోసం. ప్రతిపాదనలు ఇవ్వాలని ఏఈకి సూచించారు. ఈ వేసవిలో పాఠశాల భవనం పై అంతస్తు కూడా పూర్తి చేయిస్తామని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. నిరు పేద వర్గాలకు విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని, అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించాలనే లక్ష్యంతో యూపీఏ ఛైర్పర్సన్ సోనియా గాంధీ,అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ విద్యా చట్టాన్నీ ప్రవేశపెట్టారన్నారు .ప్రతి నియోజక వర్గం లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నారని, మంత్రి లక్ష్మణ్ కుమార్, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ప్రస్తుతం ఉన్న భవనం పై మరో అంతస్తు వేసేందుకు మంజూరుకు కృషి చేస్తానన్నారు. మధ్యాహ్న భోజన వంటశాల గది మంజూరుకు కృషి చేస్తానని,ప్రభుత్వ పరంగా సమస్యలు పరిష్కరిస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో మాజీ కౌన్సిలర్లు రమేష్ రావు, నక్క జీవన్,బింగి రవి,నాయకులు రమేష్ బాబు,శంకర్,గిరిధర్, నాగేంద్ర, బొల్లి శేఖర్,కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# ఉపసర్పంచ్‌ల నూతన కార్యవర్గం ఎన్నిక



**చురకలు విలేకరి, మల్లాపూర్, జనవరి 2 :** మల్లాపూర్ మండల ఉప సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాల ఉప సర్పంచులు సమావేశమై మండల ఉప సర్పంచుల ఫోరాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా మల్లాపూర్ గడ్డం సోమా రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బాలసాని ప్రణయ్, ప్రధాన కార్యదర్శిగా భానవత్ శ్రీనివాస్, కోశాధికారులు రొడ్డ హారిక, రాజు, వంగా పోతయ్య,తోట రాజు కుమార్ లను ఏకగ్రీవం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించారు. గ్రామస్తుల సహకారంతో గ్రామాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని ఉప సర్పంచులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సరికెల మహిపాల్, కూచన పెల్లి శ్రీనివాస్, ఇప్పపెల్లి గణేష్, జగన్ రెడ్డి, సోమ నాగర్జున్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం గారూ హ్యాపీ న్యూ ఇయర్

**-సీఎం రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత ప్రణవ్**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 2 :** హుజురాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ శుక్రవారం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లను కలుసుకున్నారు. వారికి ప్రణవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హుజురాబాద్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీని ప్రణవ్ ముందుకు తీసుకువెళ్తున్న తీరును వారు ప్రశంసించారు. మరింత బలంగా పని చేయాలని,తాము అండగా ఉంటామని ,రాబోయే మున్సిపల్, పంచాయతీరాజ్ ఎన్నికల్లో గట్టిగా పనిచేయాలని,అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవాలని సిఎంతో పాటు మహేష్ కుమార్ గౌడ్.. ప్రణవ్‌కు సూచించినట్లు తెలిసింది.



## రైతులకు మెరుగైన

# సేవలు అందించడమే లక్ష్యం

**-ఎన్పిడిసిఎల్ ఎస్ఈ సుదర్శనం**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 2 :** రైతులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ అధికారులు నేరుగా వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి సమస్యలను పరిష్కరించే విద్యుత్ అధికారులు పొలం బాట కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని జగిత్యాల సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి. సుదర్శనం తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పొలం బాట ద్వారా ఇప్పటి వరకు సర్కిల్ పరిధిలో 203 పొలంబాట కార్యక్రమాలు నిర్వహించామని ఆయన వివరించారు. ఈ తనిఖీల్లో గుర్తించిన సమస్యలను తక్షణమే పరిష్కరించినట్లు పేర్కొన్నార. 303 వంగిన స్తంభాలను సరిచేశామని, 1874 చోట్ల లూజ్ లైన్లను (వేలాడుతున్న వైర్లు) బిగించామన్నారు. 1349 మధ్య స్తంభాలను (ఇంటర్ పోల్స్) ఏర్పాటు చేశామన్నారు. ట్రాన ఫార్మర్లు ఫెయిల్ కాకుండా ఉండేందుకు సరైన ఎర్తింగ్ సౌకర్యం కల్పిస్తున్నామని ఎస్ఈ తెలిపారు. రైతులు మోటార్లకు కెపాసిటర్లు అనుర్చుకోవడం వల్ల మోటార్లు ఎక్కువ కాలం మన్నికగా ఉండటమే కాకుండా నీళ్ల ప్రెషర్ మెరుగ్గా ఉంటుందన్నారు. ప్రమాద రహిత సర్కిల్గా తీర్చిదిద్దేందుకు జీరో విద్యుత్ ప్రమాదాల కార్యక్రమం చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. సర్కిల్లోని డి.ఈ (టెక్నికల్) అధికారులను ప్రత్యేకంగా సేఫ్టీ అధికారులుగా నియమించి, రైతుల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. తక్కువ ఎత్తులో ఉన్న 142 ట్రాన్స్‌ఫార్మర్ల గద్దెల ఎత్తు పెంచామని, ప్రమాదకరంగా ఉన్న డబల్ ఫీడింగ్, లో- లెవెల్ లైన్ క్రాసింగ్లను సరిచేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 1412 మార్పులు చేశామన్నారు. హార్వెస్టర్ల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న చో ట, తక్కువ ఎత్తులో ఉన్న లైన్ల స్థానంలో కొత్తగా 9.1 మీటర్ల ఎత్తున్న స్తంభాలను ఏర్పాటు చేశామన్నారు. రైతులు, వినియోగదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ వి ద్యుత్ పనులను స్వంతంగా చేయకూడదని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే అధికారులను సంప్రదించాలని కోరారు. రైతులకు ఎటువంటి విద్యుత్ ఇబ్బందులు తలెత్తినా వెంటనే 1912 టోల్ ఫ్రీ నంబర్కు ఫిర్యాదు చేయాలని సూచించారు. వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందించడానికి విద్యుత్ శాఖ ఎల్లప్పుడూ కంకణబద్ధులై పని చేస్తోందన్నారు.

